www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 193 | గురువారం, ఏప్రిల్ 04 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ నేతలకు కెటిఆర్ నోటీసులు



**హైదరాబాద్, క్విక్ టుడే :** ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖతోపాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా వేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖతోపాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు పంపించారు.

## రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు
# పక్కా చర్యలు

- ప్రశాంతంగా ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు - ఎన్నికల ప్రధానఅధికారితో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్



**హైదరాబాద్, క్విక్ టుడే :** రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్వర్ కుమా ర్, డా. సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలసి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు,

మిగతా 5లో...



## ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

### ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు

**హైదరాబాద్,ఏప్రిల్3 : క్విక్ టుడే :** తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్రోలియం సంస్థలు, రైల్వేతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఆర్కే భవన్‌లో ఓటర్ అవేర్‌నెస్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. రైల్వే పెట్రోలియం సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిఘా విస్తృతం చేస్తామన్నారు సీఈఓ వికాస్ రాజ్. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఆయన గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



## వయనాడ్‌లో
# రాహుల్ నామినేషన్

తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్ - ప్రజాస్వామ్య పరిగణలో కలసి రావాలని రాహుల్ పిలుపు - వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ

**తిరువనంతపురం, క్విక్ టుడే :** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల

మిగతా 5లో...

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో
# 13మంది నక్సల్స్ మృతి

### ఎన్‌కౌంటర్ ముగిసిందన్న భద్రతాబలగాలు

**బిజాపూర్, క్విక్ టుడే :** ఛత్తీస్‌గఢ్ లోని బిజాపూర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది. భద్రతాదళాలకు, నక్సల్స్ మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమ య్యారు. పలువురు నక్సల్స్ గాయపడ్డారు. మంగళవారం నాడు మొదలైన ఈ ఎన్‌కౌంటర్ బుధవారంతో ముగిసిం దని భద్రతా బలగాలు ఒక అధికారిక ప్రకటనలో తెలిపా యి. పలువురు నక్సల్స్ గాయపడినందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాయి. బిజాపూర్ ఎన్‌కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ

మిగతా 5లో...



# గొంతెడుతున్నా పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణ వ్యాప్తంగా రోడ్డెక్కుతున్న మహిళలు
- మంచినీటి బిందెలతో నిరసనలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో గొంతు ఎండి మంచినీళ్లు మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని చెప్పారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శి ంచారు. కేసీఆర్ పాలనలో నీటికోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని వెల్లడిం చారు. ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానందతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు ఉన్నా వినియోగించడం ఈ ప్రభుత్వానికి చేతకవాడం లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ మీద కాకుండా వాటర్ ట్యాప్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. చేరికల కోసం పార్టీ గేట్లు ఎత్తడం కాదు.. రైతుల కోసం



మిగతా 5లో...

## కెటిఆర్ ఆలోచించి
# మాట్లాడాలి

- అవాకులు చవాకులు పేలితే సహించం
- ఎవరి తాట తీస్తారో మున్ముందు తెలుస్తుంది
- తుక్కుగూడ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



**హైదరాబాద్, క్విక్ టుడే :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు తుక్కుగూడలో కాంగ్రెస్ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ తమ ప్రభుత్వంపై

మిగతా 5లో...

## తాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత
# పదిమంది ఐఎఎస్‌లకు బాధ్యతలు అప్పగింత

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 33 జిల్లాలకు

మిగతా 5లో...



## కిన్నెర మొగులయ్యకు సిఎం రేవంత్ ప్రశంసలు

**హైదరాబాద్, క్విక్ టుడే :** కిన్నెర వాయిద్యం అనగానే.. తెలంగాణలో చాలామందికి దర్శనం మొగులయ్య గుర్తుకువస్తారు. తరాలు మారుతున్నా.. కొత్త కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తున్నా ఆనాటి కళను వెలుగులోకి తీస్తూ కిన్నెరకు విశేష గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన సేవలకు కేంద్రం ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు కూడా ఇచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా గుర్తించి ఆయనకు ఆర్థికసాయం చేసింది. తాజాగా మొగిలయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలుసుకున్నారు. సీఎం ముందు కిన్నెర కళను ప్రదర్శించడంతో స్వయంగా చూసి ఫిదా అయ్యారు.

## ప్రభుత్వ భవనాలు, స్థలాలలో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించరాదు

### నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 3. (క్విక్ టుడే)** : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ అతిథి గృహాలు, విశ్రాంతి గృహాలు, ప్రభుత్వ రంగ సంస్థల అతిథి గృహాలలో ఉంటూ ఏటువంటి రాజకీయ కార్యకలాపాలు నిర్వహించకుడదని జిల్లా ఎస్పీ చందన దీప్తి వెల్లడించారు.
బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ప్రభుత్వ భవనాలు, మరియు అతిథి గృహాలు, విశ్రాంతి గృహాల ప్రాంగణాల్లో రాజకీయ పార్టీల సభ్యుల సమావేశాలు,పార్టీ మీటింగ్లు, ప్రెస్ మీట్ లు నిర్వహించకుడదని అలా చేస్తే మోడల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంగిచినట్లు పరిగణించి u/s 188 ipc & sec 23 r/w 26 of telangana district police act ప్రకారం కేసులు నమోదు చేయబడునని అన్నారు. ప్రభుత్వ భవనాల, ప్రభుత్వ రంగ సంస్థల గోడలకు, ప్రార్థన మందిరాలకు ఎలాంటి రాజకీయ సంబంధిత గోడ పత్రికలు, జండాలు పెట్టరాదు, కట్టరాదు అన్నారు. స్థానిక చట్టాలకు లోబడి యజమాని యొక్క నిర్దిష్ట అనుమతి సంబందిత అధికారి అనుమతి లేకుండా రాజకీయ సంబంధిత జెండాలు,బ్యానర్లు పెట్టడం, కాంపౌండ్ గోడల పైన చేతి రాతలు, వాహనాల పైన మొదలగు వాటి పై అనుమతి లేకుండా రాయకుడదని అన్నారు.

## ప్రసిద్ధ దేవాలయంలో చోరీ నిందితుల అరెస్ట్

**3,50 లక్షల విలువైన వెండి బంగారు ఆభరణాలు, రూ.41 వేలు నగదు స్వాధీనం**

**నల్లగొండ జిల్లా ఎస్పి చందాన దీప్తి**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 3.(క్విక్ టుడే ) :** ప్రసిద్ద దేవాలయాలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ చందన దీప్తి వెల్లడించారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిందితుల వద్ద నుండి మొత్తం 3,50,000 రూపాయల విలువ గల 3.462 కేజీల వెండి ఆభరణాలు, 4 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 41 వేల రూపాయల నగదు స్వాధీ నం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు %ూ%-1 కమ్మముపాటి బుచ్చయ్య, లేట్. సాయిలు, నివాసం నల్గొండ టౌన్. %ూ%-2 కూరెళ్ల సత్యనారాయణ, భీష్మాచారి, నీవాసం నల్లగొండ టౌన్, నల్లగొండ జిల్లాలోని పలు ప్రసిద్ద దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. గత కొద్ది రోజుల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పాత నేరస్థుడు అయిన కమ్మ%శీ%పాటి బుచయ్య అను వ్యక్తి తాను దొంగతనం చేసిన ఆబరణాలు తీసుకొని చండూర్ మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా బుధవారం ఉదయం 07 గంటల సమయంలో కస్తాల %ఇ% రోడ్ వద్ద చండూర్ యస్ ఐ సురేష్ తన సిబ్బంది తో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కమ్మ%శీ%పాటి బుచయ్య ను ఆపి తనికి చేయగా స్వామి వారి ఆబరణాలు కనిపించగా అట్టి ఆబరణాలు గురుంచి విచారణ చేయగా తాను చేసిన నేరం అంగికరించినట్లు వెల్లడించారు.చండూర్ మండలం లోని సంతాన సుబ్రమణ్య స్వామి గుడి వద్ద దొంగతనం చేసిన ఆబరణాలు అని చెప్పి, అంతకు ముందు చేసిన ఉడుతలపల్లి గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో, తెరాట్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గాంధే చేన్నకేశ్వర స్వామి గుడి లో, మునుగోడు లో కనక దుర్గమ్మ గుడి, నల్గొండ టౌన్ లో గంధ వారిగూడెం లో ఉన్న కనక దుర్గమ్మ గుడి, కతాల్ గూడా లోని ఆంజనేయ స్వామి గుడిలో చేసిన దొంగతనాలను ఒప్పుకొన్నాడని తెలిపారు . ఈ దొంగతనం చేసిన కొనింటిని అతను కిరాయి కి ఉంటున్న ఇంట్లో దాచి నాడని, మరి కొనింటిని కూరెల్ల సత్యనారాయణ కు అమ్మినట్టుగా ఒప్పుకొన్నాడని అన్నారు. వీరి వద్ద నుండి 3.462 కిలోల వెండి ఆబరణాలు, 4 గ్రామలు బంగారం, 41 వేల రూపాయలు నగదు, అట్టి మొత్తం విలువ 03,50,000/-నేరముకు ఉపయోగించిన మోటార్ సైకిల్, ఇనుప రాడు, సెల్ ఫోన్ స్వాదీన పర్చుకోన్నాట్లు తెలిపారు.ఈ ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి రేమాండ్ నిమ్మితం నల్గొండ కోర్ట్ నందు హాజరు ఫార్చునట్లు తెలిపారు. ఇట్టి కేసును నల్లగొండ డియస్పీ కె,శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన చండూర్ సి.ఐ, వెంకటయ్య సి.సి.యస్ సి.ఐ మహా లక్ష్మయ్య, చండూర్ యస్.ఐ సురేశ్,ఐటి కోర్ సిబ్బంది మరియు సిబ్బందిని జిల్లా యస్ పి చందన దీప్తి అబినందిచారు,

## ఎకరానికి రూ. 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3.(క్విక్ టుడే ) :** కరువుతో వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నల్లగొండలోని జిల్లా కార్యాలయంలో కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ వడ్లను సకాలంలో కొనడం లేదని, కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంట వెంటనే కొనుగోలు చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ యాసంగి నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల కింటాకు బోనస్ ఇవ్వాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు కూడా చెల్లించాలన్నారు. కొన్నిచోట్ల మిల్లర్లు తగిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదని అన్నారు. అలా కొనుగోలు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వరి పంట తో పాటు పండ్ల తోటలు కూడా ఎండిపోతున్నాయని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి ప్రారంభం కాకముందే అక్కడక్కడ మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని, మంచినీటి ఎద్దడి నివారణకు సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేస్తున్నారని అలాగే ఏఎంఆర్పి, వరద కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విషజ్వరాలు కొన్ని గ్రామాలలో వచ్చినాయని గుర్తు చేశారు ఆ గ్రామా లలో ప్రభుత్వం వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించి కావలసిన వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కాంగ్రెసును బొంద పెట్టాలి

**ఏ నాటికైనా కెసిఆర్ తెలంగాణకే శ్రీరామరక్ష**

**కెసిఆర్ బయటికి రాగానే కాల్వలో నీళ్లు పారుతున్నాయి**

**సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి టీ.హరీష్ రావు**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 3. (క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భువనగిరి లో పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే లీక్ లు ,ఫెక్ న్యూస్ లు...పాలన గాలికొదిలేశారు కాంగ్రెస్ వాళ్లు......అక్రమ కేస్ లతో కాలయాపన చేస్తుందిఅన్నారు .ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అంటున్నాడు రేవంత్.. మరి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరికలతో కాంగ్రెస్ బిజీ అయ్యింది.. కేసీఆర్ బయటికి రాగానే రాష్ట్రంలో కాల్వల్లో నీళ్లు పారుతున్నాయ్. ఎనటికైన కేసీఆర్ రే తెలంగాణ కు శ్రీరామరక్ష అన్నారు. ఎన్నికల కోడ్ సాకుతో హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది...ధాన్యం కి 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది అన్నారు . కాంగ్రెస్ కు ఓటు అడిగే హక్కు లేదు... ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తాం అని మోసం చేశారు..కార్యకర్తలు కాంగ్రెస్ మోసాలను గ్రామాల్లో విడమర్చి చెప్పాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అంతా ఉద్యమ స్పూర్తితో పోరాటం చేయాలని .
అలివి గాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది. ఇవ్వాళ కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది అన్నారు .కొంత మంది స్వార్ధపరులు పార్టీని వీడి పోతున్నారు. వాళ్ళను ప్రజలు నమ్మడం లేదు.. భువనగిరి లో గెలుస్తాం. క్యామ మల్లేష్ మాస్ లీడర్...తప్పకుండా గెలుస్తారు అన్నారు. స్వయానా రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుండి సస్పెండ్ అయిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చమల కిరణ్ కుమార్ రెడ్డి అని .ప్రశ్నించే గొంతును గెలిలించండి.....అసెంబ్లీ లో కోట్లాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలవాలి అన్నారు. సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాలను నిలువునా మోసం చేసింది కాంగ్రెస్ నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారుఅన్నారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను చంపిన పార్టీ బీజేపీఅని, మళ్ళీ అధికారంలో కి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీనే అన్నారు. కొంత మంది పార్టీ విడి పోతే ఎం నష్టం లేదు. పార్టీ వదిలి పోయిన వారు కాళ్ళు పట్టుకొని బ్రతిమిలాడైనా మళ్ళీ వారిని పార్టీలో చేర్చుకోమ్ అన్నారు .ఈ భూమి ఉన్నంత కాలం బి ఆర్ ఎస్ ఉంటుంది అన్నారు. భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్, జనగామ శాసనసభ్యులు ప ల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,మాజీ శాసనసభ్యులు గొంగడి సునీత మహేందర్ రెడ్డి. గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ**




నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3. (క్విక్ టుడే ) : ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండ మండలం కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి సమస్యలను కూలీలను అడిగి తెలుసుకుని , గ్రామ కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ సరైన కూలి గిట్టుబాటు కావడం లేదని అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు పని ప్రదేశాలలో టెంటు, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ పని ప్రదేశంలో ఉండాలని నిబంధనలు ఉన్న ఎక్కడా అమలు జరగడం లేదని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు జిల్లాల్లో కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే ఉపాధి కూలీలకు కావలసిన మౌలిక సదుపాయాలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ పరమేష్, రామ్మోహన్ ,పబ్బిళ్ళ లింగమ్మ, ఎల్లమ్మ, సౌందర్య ,శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రేణుక, పుష్పలత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.









# ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజల్లో పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన



**బీబీనగర్ ఏప్రిల్ 03 (క్విట్ టుడే ) :** మొక్కలు నాటి ప్రకృతి సంరక్షకులుగా ఎన్ఎస్-ఎస్ వాలంటరీలు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రీతి అన్నారు. బీబీనగర్ మండలంలోని పల్లెగూడెం రుద్రవెల్లి గ్రామాల్లో యూనిట్ వన్ అండ్ టూ జాతీయ సేవా పథకం ద్వారా సెయింట్ పాయిస్ డిగ్రీ మరియు పీజీ కళాశాల నాచారం హైదరాబాద్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆర్తి ,ప్రీతి ఆధ్వర్యంలో బీబీనగర్ లో మండలంలో జాతీయ సేవ పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొని పల్లె ప్రజలు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. స్వచ్ఛత గురించి ప్రజల్లో అవగాహన గురించి పరిశుభ్రత గురించి పలు కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు పాఠశాలల్లో కూడా రంగుల వేసే కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో డ్రాయింగ్ కార్యక్రమాలు ట్రైనింగ్ ప్రోగ్రాంలో పెయింటింగ్ మరియు పిల్లలకు పోషణ గురించి కొన్ని రకాల ఆటపాటలతో వాళ్లకు చదువు మీద ఆరోగ్యం మీద అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్ విజయవంతం కావడానికి సెయింట్ పాయిస్ కరస్పాండెంట్ అల్పజ, ప్రిన్సిపల్ డాక్టర్ వేలంగని బీబీనగర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, క్యాంపుకు సహకరించిన రవీందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజల్లో పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన




**బీబీనగర్ ఏప్రిల్ 03 (క్విట్ టుడే ) :** మొక్కలు నాటి ప్రకృతి సంరక్షకులుగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రీతి అన్నారు. బీబీనగర్ మండలంలోని పల్లెగూడెం రుద్రవెల్లి గ్రామాల్లో యూనిట్ వన్ అండ్ టూ జాతీయ సేవా పథకం ద్వారా సెయింట్ పాయిస్ డిగ్రీ మరియు పీజీ కళాశాల నాచారం హైదరాబాద్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆర్తి ,ప్రీతి ఆధ్వర్యంలో బీబీనగర్ లో మండలంలో జాతీయ సేవ పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొని పల్లె ప్రజలు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. స్వచ్ఛత గురించి ప్రజల్లో అవగాహన గురించి పరిశుభ్రత గురించి పలు కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు పాఠశాలల్లో కూడా రంగుల వేసే కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో డ్రాయింగ్ కార్యక్రమాలు ట్రైనింగ్ ప్రోగ్రాంలో పెయింటింగ్ మరియు పిల్లలకు పోషణ గురించి కొన్ని రకాల ఆటపాటలతో వాళ్లకు చదువు మీద ఆరోగ్యం మీద అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్ విజయవంతం కావడానికి సెయింట్ పాయిస్ కరస్పాండెంట్ అల్పజ, ప్రిన్సిపల్ డాక్టర్ వేలంగని బీబీనగర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, క్యాంపుకు సహకరించిన రవీందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్లమ్మ తల్లి దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని బండ కొత్తపల్లి గ్రామంలో బుధవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకున్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి గుండాల మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపాలదాస్ యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ననుబాల ఎర్రయ్య కాంగ్రెస్ పార్టీ మండల చిందం ప్రకాష్ నాయకులు సుదగాని రామచంద్ర గౌడ్ పెద్దపడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు గౌడ్ అమ్మవారిని తదితరులు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శివరాత్రి వెంకన్న ఉపాధ్యక్షులు శివరాత్రి బీరయ్య కమిటీ సభ్యులు శివరాత్రి ఎల్లయ్య అశోక్ శ్రీను రవి సురేష్ శ్రీకాంత్ యాదగిరి ప్రవీణ్ రమేష్ చిట్టి అజయ్ శివ మహేష్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి అనంతరం సుద్దాల తురకల షాపురం పెద్దపడిశాల వస్తాకొండూరు సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏఈఓ ఆకాంక్ష మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చునని అన్నారు. దాన్యం లో మట్టి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని అన్నారు ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులు తమ ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే సింగిల్ విండో బ్యాంకు అధికారులు రైతు పేరు చేసుకుంటారని ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం లేకుండా తాలు లేకుండా రైతులు తమ ధాన్యాన్ని జల్లెడ పట్టి దాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఈఓ నాగయ్య హనుమంతు మిర్యాల గోపయ్య రణమల్ల రామ్ రెడ్డి గోలు చంద్రయ్య సోక్కం సత్యనారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరిని ఢీకొట్టిన లారీ

**– ఒకరికి గాయాలు, రెండు గొర్రెల మృతి**



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పాచిల్ల గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద ఏపీ 20 యు 9396 నెంబరు గల లారీ అతివేగంతో అదుపుతప్పి గొర్రెల మందపై నుండి అతివేగంగా వచ్చి గొర్రెల కాపరి ఢీకొట్టడంతో ఎలగందుల సైదులుకి తీవ్రగాయాలయ్యా రెండు గోర్లు చనిపోయిన సంఘటన పాచిల్ల దుర్గమ్మ గుడి వద్ద చోటు చేసుకున్నది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, ఏప్రిల్ 3, క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలం శంకరాపురం గ్రామంలోని సూరం శ్రీనివాస్ రెడ్డి సత్తక్క ల కుమారుడు సందీప్ రెడ్డి శృతి రెడ్డిల రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశిరాధించిన చెన్నూరు ఎమ్మెల్యే డా జి.వివేక్ వెంకటస్వామి.

# పినపాక కో ఆర్డినేటర్ గా గురజాల గోపి నియామకం



**పినపాక, ఏప్రిల్ 3, క్విక్ టు డే న్యూస్ :** పినపాక నియోజకవర్గం లోని మణుగూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మణుగూరు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురజాల గోపిని పినపక నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినట్లు గురజాల గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బులోపేతానికి కృషి చసిన గుర్తించి పెనుపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను శిరసా వహిస్తూ రేపు జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ ను గెలిపించే దిశగా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఏడీఏ



**పినపాక, ఏప్రిల్ 3, క్విక్ టు డే న్యూస్ :** మణుగూరు మండలం లోని చిన్న రాయిగూడెం, సమితి సింగారం, రామానుజవరం, మణుగూరు, పగిడేరు, చిక్కుడుగుంట, గ్రామ పంచాయతీలో ప్రాథ మిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వ్యవసాయ శాఖ ఏడిఏ తాతారావు ప్రారంభించారు. కేంద్రాల ప్రారంభోత్సవానికి ఏఈఓ పవన్, రవి, సీఈవో జ్ఞాన దాసు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ బహిరంగ సభను జయప్రదం చేయండి

**వేలాదిగా జనాలను తరలించండి**

**మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్**

**పినపాక, ఏప్రిల్ 3, క్విక్ టు డే న్యూస్ :** తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభ కు నియోజకవర్గం, గ్రామా మండలాల నుండి వేలాది జనాలను తరలించి బహిరంగ సభను జయప్రదం చేయాలని మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ పిలుపునిచ్చారు.



పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల పట్టణానికి చెందిన డివి రాయల్ గార్డెన్ లో బుధవారం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజాపాలన ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో తుక్కుగూడలో బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 6 గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మరొకసారి జరిగే తుక్కుగూడ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం, మండలాల నుండి వేలాది గా జనాలను తరలించి బహిరంగ సభ ను జయప్రదం చేసే విధంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై జనాలను తరలించే విధంగా నిర్విరామ కృషి చేయాలని కోరారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
చేయాలనే కోరిక ప్రతి ఒక్కరిలో కలగాలని అందుకోసం ప్రతి ఒక్కరు చయి చేయి కలిపి ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వా తీరును ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. సమావేశానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు యువజన సంఘాల కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జెండా మోసిన కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించం

**పిసిసి జనరల్ సెక్రెటరీ వల్లే నారాయణరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 3. (క్విక్ టుడే ) :** తిప్పర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించం అని,ఈ విషయంపై అధిష్టాన దృష్టికి తీసుకెళ్తానని వల్లే నారాయణరెడ్డి అన్నారు ఆయన బుధవారం తిప్పర్తి మండల లోని మరి గూడెం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి అధర్య పడద్దని అన్నారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఓ నాయకుడు కార్యకర్తలను ప్రతి గ్రామంలో బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. మండలంలో టిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే ఐకెపి సెంటర్లు కట్టబెట్టడం ఇది ఎంతవరకు సబబు అని అన్నారు. అధికారం లేనప్పుడు పార్టీ కొరకు శ్రమించిన కార్యకర్తలను కాదని కొత్తగా వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. పార్టీ కొరకు కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఇట్టి విషయాన్ని అధిష్టానం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మండలంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తండు సతీష్ గౌడ్. గుండు శ్రీనివాస్ గౌడ్. గుండెబోయిన విద్యాసాగర్. బచ్చయ్య. కాటపల్లి సైదులు. ఎస్ ఎన్ చారి. మల్లయ్య శ్రీను వెంకన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన**






**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (క్విక్ టుడే) :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. రాండమేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా? అని జిల్లా కలెక్టర్ పార్టీల ప్రతినిధులను అడుగగా, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అనుమానాలు లేవు అని సమాధానం ఇవ్వడంతో ఈవీఎంల మొదటి రాండమేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్,6 నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరపున
బిజెపి అధికార ప్రతినిధి లింగస్వామి, కాంగ్రెస్ ప్రతినిది జూలకంటి సైదిరెడ్డి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బి ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యారా శ్రీను తదితరులు హాజరయ్యారు.

# సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి

**సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్ అందజేత**

**నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (క్విక్ టుడే) :** సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షనమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి పోలీస్ సైబర్ వారియర్స్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ చందన దీప్తి పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్స్ అందజేసారు. అనంతరం జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకునే



చర్యల పై అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు, అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు, కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదు అన్నారు. ఈ మద్య కాలంలో మోసపూరితమైన ఆన్ లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని,జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ NCRP portal (www.cybercrime.gov.in%) లో ఫిర్యాదు చేయగలరని అన్నారు.


# శివతత్త్వం: నిత్యం.. సత్యం.. అనంతం

పరమశివుడు అర్ధనారీశ్వరుడు. ఆదిభిక్షువు. భక్త వత్సలుడు. బోళాశంకరుడు. నిర్వికారుడు, నిరాకారుడు, నిరాడంబరుడు. ఇన్ని వేదాంత లక్షణాలున్న ఈశ్వరుడు ఏ శివక్షేత్రంలో చూసినా లింగాకారంలోనే కనపడతాడు కాని శరీరాకృతిలో దర్శనమివ్వడు. అదెలాగంటే ఒక వృత్తం తన ఆకారంలో చాలా గొప్పది. అది అనంతమైన మోతాదులో పెరుగుతూ వెళ్లినా దాని కేంద్రం ఒక్కటే. పరిపూర్ణ తత్త్వమనేది ఒక గోళానికి చెందింది. పరిపూర్ణమైన దానిలోని భాగాలన్నీ పరిపూర్ణాలే అని తెలుసుకోగలగడమే ఆధ్యాత్మిక సాధన! అందుకే పౌరాణికవేత్తలు సృష్టి యావత్తూ శివలింగమేనంటారు. అన్ని స్పందనలూ, చేతనలూ ఈశ్వరుడిలోనే, ఈశ్వరుడి వల్లనే అంటారు! అందుకే అటు అనంతం ఇటు అనంతం,్పైన అనంతం, కింద అనంతం చుట్టూ తిరిగి చూస్తే సర్వం లింగాకారమే... అదే శివతత్త్వం.

మహేశ్వరుని వంటి నిరాడంబరుడు మనకెక్కడా దర్శనమివ్వడు. గజచర్మం కట్టుకుంటాడు. చేతిలో కపాలం పట్టుకుని బిచ్చమెత్తుకుంటాడు. కాష్టాలవాడలో కాపురముంటాడు. విషపు నాగులను మెడనిండా మాలలుగా ధరిస్తాడు. రుద్రాక్షపూసల్ని వంటినిండా అలంకరించుకుంటాడు. ఆయన సిగలో చంద్రుడున్నాడని గొప్పలు పోదామంటే అదీ కుదరదు. ఆ శిరస్సున ఉండే చంద్రుడు వెన్నెల సోనలు కురిపించే నిండు చందురుడేమీ కాదు. సన్నని చంద్రరేఖ. పోనీ, సరైన వాహనమైనా ఉందా అంటే లేదు. ముసలి ఎద్దునెక్కి ఊరేగుతాడు. ఆయనని సేవించే పరిజనం ఏమైనా పెద్దవాళ్లా అంటే ప్రమద గణాలు, భూతగణాలే. అయితేనేం, వారితోనే ఆయన జగత్ ప్రసిద్ధుడయ్యాడు.

### మహా విరాగి

ఎంత పేదవారయినా సరే, పెళ్లికి పట్టుబట్టలు కట్టుకుంటారు, వంటికి చందనాలు అద్దుకుంటారు. సుగంధ పరిమళాలతో కూడిన పూదండలను అలంకరించుకుంటారు. వేగంగా సంచరించే పక్షినో, జంతువునో వాహనంగా చేసుకుంటారు. పెళ్లికి అందరూ రాగలిగేందుకు అనువైన ముహూర్తాన్ని చూసి పగలు లేదా సాయంత్రం పెళ్లి పెట్టుకుంటారు. కానీ, పరమ విరాగి అయిన శివుడేమో పెళ్లికి కూడా గజచర్మమే కట్టుకు తిరుగుతాడు. ముసలి ఎద్దునెక్కి వూరేగుతాడు. ఏ వాసనా లేని తుమ్మిపూలు చాలంటాడు. బూడిద పూసుకు తిరుగుతాడు. ఒక విందూ లేదూ, వినోదమూ లేదు. తన భక్తులు తనకు నవకాయ పిండివంటలు వండి నివేదించనక్కరలేదు. కటిక ఉపవాసముంటే చాలంటాడు. తనకోసం ఒక పూట మేలుకుని ఉంటే మంచిదంటాడు.



### ప్రతి చర్యలోనూ అంతులేనంతటి అంతరార్థం

శివుణ్ణి దిగంబరుడంటారు. దిగంబరుడంటే దిక్కులే వస్త్రాలుగా కలిగినవాడని అర్థం. అందుకే ఆయన సర్వాంతర్యామి అయ్యాడు. లోకంలో ప్రతివారు కీడును పోగొట్టుకోవడానికి, సంపదలు పొందడానికి మంగళకర ద్రవ్యాలైన సుగంధ చందనాదులను ధరిస్తారు. ఇవి మళ్లీ కోరికలు పుట్టిస్తాయి. కోరికలు లేనివాడయిన శివునికి వీటితో పనిలేదు. అందుకే అన్నింటికీ దూరంగా ఉంటాడు. భాగ్యవంతుడు కాకున్నా కోరిన వారికి సకల సంపదలను ప్రసాదిస్తాడు. సంచరించేది శ్మశానంలోనే అయినా, లోకాన్నిటినీ శాసించ గలడు. తనకే సంపదలూ లేకపోతేనేం, ఆయన అనుగ్రహమే గొప్ప సంపద. అంటే మనకు ఏమీ లేకపోయినా, అవతలి వారికి ఇవ్వాలన్న మనసు ఉంటే చాలనీ, పైపై ఆడంబరాలు లేకున్నా, గొప్ప కార్యాలు సాధించడానికి అదేమీ అడ్డం కాదన్నది ఆయన రూపంలోని, చర్యలలోని అంతరార్థంగా భావించాలి.

### అర్ధనారీశ్వరత్వం

శివుడెలా ఉంటాడో, ఆయన భార్య పార్వతి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఆయన గజచర్మమే చుట్టుకున్నా, ఆవిడ మాత్రం పట్టుబట్టలు కట్టుకుంటుంది. ఒంటినిండా నగలు ధరిస్తుంది. శరీరానికి చందనం అద్దుకుంటుంది. సింహాన్ని వాహనంగా చేసుకుని నవరత్న ఖచిత సింహాసనంపై ఆసీనురాలవుతుంది. తనకు లేవు కదా అని ఆయన తన దేవేరి అయిన పార్వతిని పట్టుబట్టలు కట్టుకోవద్దనలేదు. ఆభరణాలు ధరించవద్దని కానీ, అలంకారాలు చేసుకోవద్దని కానీ శాసించలేదు. ఆమెను ఆమెగా ప్రేమించాడు. తన శరీరంలో సగభాగాన్ని ఆమెకు ఇచ్చేశాడు.



శివతత్త్వాన్ని అలవాటు చేసుకోవడమంటే నిరాడంబర జీవితాన్ని ఎంచుకోవడమేనని వేదాంతులు, పండితులు చెబుతారు. ఎందుకంటే అది అనుభవంలోకి వస్తే తప్ప అర్థం కాదు. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఫలానా ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుంచి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతా లయమైపోతున్నదో అదే శివతత్త్వం. దీని నుంచి బయటకు వెళ్లడానికి వీలుకాదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. ఆయన విశ్వరూపుడు. అదే సమయంలో ఆయన రూపం లేనివాడు, నిరాకారుడు. ఒకవైపు రుద్రమూర్తి. మరోవైపు బోళాశంకరుడు. సుందరేశుడు ఆయన. సౌందర్యానికి అధిపతీ ఆయనే.అదే సమయంలో భయంకరమైన అఘోర రూపం కూడా ఆయనదే. ఆనంద తాండవంలో చైతన్య శీలతనూ, ధ్యానంలోని స్థిరత్వాన్నీ, చీకటినీ, వెలుగు నూ, అమా యకత్వాన్నీ, తార్కికబుద్ధినీ, దయాగుణాన్నీ.. అన్నింటినీ కలగలిపి ఒక్కటిగా పంచేదే శివతత్త్వం. ఇది ఒక లీల. విశ్వచైతన్యపు ప్రదర్శన. ఎలాగైతే నాట్యమూ, నాట్యకారుడూ విడివిడి గా ఉండ లేరో.. అలాగే సృష్టి, సృష్టికర్త వేర్వేరు విషయాలు కావు. ఈ సత్యమే నటరాజ స్వరూపంలో కనిపిస్తుంది. ఈ రూపంలో పంచభూతాలు గోచరిస్తాయి. నటరాజు స్వయంగా చైతన్య స్వరూపం. ఆయన ఆనం ద నర్తనమే ఈ విశ్వం. ఆ సత్యమే శివతత్త్వం. ఆ ఆనందాన్ని అనుభవించగలిగే పర్వదినమే మహా శివరాత్రి. భక్తులు ఉపవాస జాగరణలు చేసేది ఆ అలౌకిక ఆనందాన్ని ఆస్వాదిం చేందుకే!

### మృత్యుంజయం

అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావు లేదు. అది ఒక శరీరం నుంచి మరొక శరీరానికి ప్రయాణిస్తుంది. మృత్యుంజయత్వం అంటే ఈ అశాశ్వతమైన జీవనంపై గెలిచి, మనసు శాశ్వతత్వానికి చేరుకోవడం. నేను శాశ్వతం, ఎన్నటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నదని మనసు గ్రహిస్తుంది. అప్పుడు భయం ఉండదు. భయం అనేది మృత్యువుకు గల సంకేతాలలో ఒకటి. భయాన్ని జయించినపుడు ఈ అశాశ్వతమైన విషయాలను గుర్తుంచుకోవడం మానేసి, ఎన్నటికీ నాశనం కాని దానికోసం కదులుతాం. మనం ఈ రెండింటి కలయికగా ఉన్నాం. ఆత్మ... నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలాసార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసును ఈ పరిమితమైన గుర్తింపు నుంచి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపు దిశగా మృత్యుంజయ మంత్రం తీసుకెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉంది. ఆకాశమే కేశాలుగా గల అమిత బలవంతుడైన శివుడు మనల్ని బలవంతునిగా చేయుగాక. ఏ బంధాలూ లేని ఆ పరమ శివుడు మనల్ని అన్ని బంధాల నుంచి విముక్తుణ్ని చేయుగాక అని అంతరార్థం.

### మారేడుతో ఎందుకు పూజిస్తారు?

మహాశివుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. అందుకే మారేడును 'శివేష్ట' అని అంటారు. మారేడు ను బిల్వం అని కూడా అంటారు. బిల్వం అంటే శ్రీఫలం. అంటే లక్ష్మీదేవికి ఇష్టమైన ఫలాలను ఇచ్చేదనీ, సిరిని తెచ్చే ఫలం కలది అని అర్థం. మారేడు మంగళకరమైనది. మారేడు పత్రాలు త్రిశిఖలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతంగా భావిస్తారు. బిల్వపత్రాలతో పూజించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంది. గాలిని, నీటిని శుభ్రపరచడంలో మారేడు ఆకులను మించినవి లేవు. ఈ చెట్టు గాలి శరీరానికి సోకినా, ఈ గాలిని పీల్చినా జబ్బులు రావు. బాహ్య, అంతర కణాలను శుద్ధి చేసి, శరీరాన్ని శ్రేష్ఠంగా ఉంచుతుంది. దేవాలయం గర్భగుడిలో గాలి సోకదు, సూర్యకిరణాలు ప్రసరించవు కనుక స్వచ్ఛత కోల్పోయే అవకాశం వుంది. అలాంటి వాతావరణంలో మారేడు ఆకులు స్వచ్ఛతను కలుగచేస్తాయి. అది మారేడు విశిష్టత. సూర్యుడిలో ఉండే తేజస్సు మారేడులో ఉంటుంది. శరీరం లోపలి భాగాల్లో, బయట వాతావరణంలో ఎక్కడ చెడు ప్రభావం ఉన్నా, దాన్ని హరిస్తుంది. మారేడు వల్ల తన భక్తులకు ఇన్ని ప్రయోజనాలున్నాయి కనుకనే మారేడంటే శివుడికి మహా ఇష్టం కాకాబోలు.

---

## తెమడ రంగును బట్టి జబ్బును ఊహించవచ్చు!



మనకు కొన్నిసార్లు దగ్గు వచ్చి తెమడ / కళ్లె / గల్ల పడుతుంటుందన్న విషయం తెలిసిందే. ఇలా తెమడ / కళ్లె / గల్ల పడటాన్ని తడి దగ్గు అంటుంటారు. ఇలా పడే తెమడ (కళ్లె) రంగును బట్టి రకరకాల వ్యాధులను కొంతవరకు అనుమానించి, వాటికి తగిన విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించవచ్చు.

ఉదాహరణకు తెమడ రంగు...

ఆకుపచ్చగా ఉంటే... దాన్ని సూడోమోనాడ్ అనే కుటుంబానికి చెందిన సూడోమొనాస్ అనే ఒక రకం బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల దగ్గు వస్తుండవచ్చు.

పసుపుపచ్చగా ఉంటే... క్లెబిసిల్లా నిమోనియా తరహా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు వచ్చే దగ్గుతో పాటు ఈ రంగులో తెమడ (కళ్లె) పడవచ్చు.

ఎర్రగా ఉంటే... సూడోమొనాలీ, నీమోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు ఎర్రరంగులో కళ్లెపడవచ్చు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు కూడా ఎర్రరంగు కళ్లె పడవచ్చు. అయితే ఇలా ఎర్రరంగు పడ్డప్పుడల్లా అది క్యాన్సర్‌కు సూచన అని అందోళన పడాల్సిన అవసరం లేదు. ఇలా కనిపించేవాళ్లలోనూ క్యాన్సర్ ఉండేవారి శాతం చాలా తక్కువ.

నల్లగా ఉంటే... కాలుష్యం బారిన పడటం, పొగతాగడం వంటివి జరిగి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తే అప్పుడు దగ్గుతో పాటు వచ్చే కళ్లె నల్లగా ఉండవచ్చు.

---

## భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ విహారం.. ఖండాంతరాలు దాటి..

**భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ... మన పక్షి ప్రేమికుడు సలీం అలీ మానసపుత్రిక. పక్షులు... ఖండాలు దాటి వస్తాయి. పర్యాటకులు... దేశాలు దాటి వస్తారు. పిల్లలు... ఏకంగా బడినే తెచ్చేస్తారు.**

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ రాజస్థాన్‌లో ఉంది. ఈ ప్రదేశం దేశరాజధాని ఢిల్లీకి ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కు సమదూరంలో ఉంది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత పశ్చిమంగా యాభై కిలోమీటర్లు ప్రయాణిస్తే భరత్‌పూర్‌లో ఉంటాం. ఏటా ఇక్కడికి సైబీరియా పక్షులు వస్తాయి. ఇక్కడ ఉన్నవి, అతిథులుగా వచ్చినవి కలిపి మొత్తం 370 పక్షిజాతులను చూడవచ్చు. అందుకే ప్రపంచంలోని ఆర్నిథాలజిస్టులు భరత్‌పూర్‌కి క్యూ కడతారు. ఏడాదికి లక్ష మంది పర్యాటకులకు తగ్గరు, వారిలో యాభై వేల మంది విదేశీయులే. స్కూలు పిల్లలైతే ఆ పరిసరాల జిల్లాలే కాదు ఢిల్లీ నుంచి కూడా ఎక్స్‌కర్షన్‌కి భరత్‌పూర్‌కి వస్తారు. పిల్లలకు వంద పేజీల పుస్తకంతో కూడా చెప్పలేనన్ని సంగతులను ఒక్క టూర్‌తో చెప్పవచ్చు. అందుకే బడి అప్పుడప్పుడూ అడవిలోకి వచ్చేస్తుంటుంది.

### ఏనుగు అంబారీ!

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీలో ఎలిఫెంట్ సఫారీ, జీప్ సఫారీతోపాటు రిక్షా సఫారీ కూడా ఉంటుంది. పక్షులు శబ్దాలకు బెదిరి ఎగిరిపోకుండా ఉండాలంటే ఏనుగు మీద కానీ రిక్షాలో కానీ వెళ్లాలి. రిక్షావాలానే గైడ్‌గా వ్యవహరిస్తాడు. దట్టమైన అటవీప్రదేశంలోకి వెళ్లడానికి మాత్రం జీప్ సఫారీనే మంచి ఆప్షన్. ఇక్కడ సఫారీ పగలు మాత్రమే. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుంది. బర్డ్ శాంక్చురీ ప్రవేశ ద్వారం దగ్గరే జీప్ బుక్ చేసుకోవాలి. మితిమీరిన శబ్దాలను, హారన్‌లను అనుమతించరు. సొంత వాహనంలో వెళ్లినా సరే శాంక్చురీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఆ వాహనాన్ని వదిలి టూరిజం శాఖ వాహనాల్లోనే లోపలికి వెళ్లాలి. ఇక్కడ ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్‌ను అనుమతిస్తారు. కానీ ఎంట్రీ టికెట్‌తోపాటు కెమెరాలకు చార్జ్ చెల్లించాలి.

### వేటాడే అడవి కాదిప్పుడు

ఇది ఒకప్పుడు భరత్‌పూర్ రాజుల వేటమైదానం. బ్రిటిష్ వైశ్రాయ్‌లు కూడా ఏటా ఇక్కడ డక్‌షూట్ నిర్వహించేవారు.

ఒక ఏడాది వైశ్రా య్ లార్డ్ లినిత్‌గో వేటలో వేలాది పక్షులు వేట ఆనందానికి బలయ్యాయి.

ప్రసిద్ధ పక్షి ప్రేమికుడు సలీం అలీ కృషితో నలభై ఏళ్ల కిందట ఈ ప్రదేశం పక్షి సంరక్షణ కేంద్రంగా మారింది.

1985లో ఇది వర ల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందింది.

అడవిలో నేల రాళ్ల మయం. నున్నటి కాలిబాట వంటి రోడ్డు కూడా ఉండ దు. రాళ్లబాటలోనే నడవాలి. కాబట్టి ఈ టూర్‌లో మంచి షూస్ ధరించాలి.

ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, జైపూర్ టూర్ ప్లాన్‌లో భరత్‌పూర్ కూడా ఇమిడిపోతుంది.

ఇదే మంచికాలం!

ఖండాంతరాల నుంచి వచ్చే వలస పక్షులను చూడాలంటే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో వెళ్లాలి. ఆహ్లాదకరంగా వెకేషన్ కోసమే అయితే ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఎప్పుడైనా వెళ్లవచ్చు. గడ్డకట్టే చల్లని వాతావరణం నుంచి సమశీతోష్ణమైన వాతావరణాన్ని వెతుక్కుంటూ వచ్చే ఈ పక్షులకు ఆరు నెలల పాటు మంచి విడిది భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ. ఏదైనా కారణం చేత ఒక ఏడాది నీటి నిల్వలు లేకపోయినట్లయితే ఈ పక్షులు నీళున్న వేరే ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. ఒకసారి ఈ చక్రం గాడి తప్పితే మళ్లీ పక్షులు ఈ ప్రదేశానికి రావడానికి చాలా ఏళ్లు పడుతుంది. ఈ బర్డ్ శాంక్చురీ అసలు పేరు కేలాదేవ్ నేషనల్ పార్క్. ఈ పక్షి సంరక్షణ కేంద్రం భరత్‌పూర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే భరత్‌పూర్ శాంక్చురీగా వాడుకలోకి వచ్చింది. ఆకాశంలో ఉండే ఇంద్రధనస్సు నేలకు దిగి పక్షుల రెక్కల్లో ఒదిగిపోయినట్లు ఉంటుంది. రంగురంగుల పక్షులు నీటిలో మునిగి చేపలు పట్టుకుని కడుపు నిండిన తర్వాత ఒడ్డుకు చేరతాయి. తడిసిన రెక్కలను విప్పార్చి సన్‌బాత్ చేస్తున్న దృశ్యం ఈ టూర్‌లో కనువిందు చేసే మరో ప్రత్యేకత.









# వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా కొత్త పాత కార్యకర్తలు భేదాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా పనిచేయాలని

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపు



**వరంగల్ ప్రతినిధి** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుదవారం హన్మకొండ భవాని నగర్ లోని వారి గృహం లో పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, మండల స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయుటకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దిశా నిర్దేశనం చేసారు మారిన రాజకీయ సమీకరణాలు నేపథ్యం లో ఏ ఐ సి సి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్యను ప్రకటిస్తూ నిర్ణయం తీసున్నందున పార్టీ నిర్ణయానికి కట్టుబడి ప్రతీ కార్యకర్త వ్యక్తిగత అభిప్రాయాలను పక్కకు పెత్తి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం సమష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా బీ ఆర్ ఎస్ ను బొందపెట్టాలి బీజేపీ ని ఎదుగానివ్వకూడదనే ధ్యేయంతో కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు

కాంగ్రెస్ పార్టీకి విదేయుడుగా పనిచేస్తున్న దొమ్మాటి సాంబయ్య పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వాలని కొరుకున్నామని బీజేపీ కేంద్ర నాయకత్వం వివిధ రాష్ట్రాల లోని కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చే కుట్రలను పసిగట్టి రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ, బీజేపీ ల ఎత్తుగడలను పసిగట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడు కునేందుకు రాస్త్రంలో బీ ఆర్ ఎస్ బలం తగ్గించేందుకు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి చేర్చుకోవాలని ఏ ఐ సి సి నిర్ణయం తీసుకోని దొమ్మాటి సాంబయ్య కు సముచిత గౌరవం ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు కడియం కావ్యని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఏ ఐ సి సి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాలని కష్టమైన భాధ ఉన్నా ఏ ఐ సి సి నిర్ణయాన్ని క్రమశిక్షణ గల ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధిలో నాతో పాటు కడియం శ్రీహరి పాత్ర మరువలేనిదని వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ద్వారా పరకాల నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని వ్యక్తిగత భేదాభిప్రాయాలు పక్కన పెట్రి ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలనికొరారు.

మంద కృష్ణ మాదిగ ఎస్ సి లలో సెంట్ మేంట్ రోల్ చేసిమాదిగా కులాన్ని రెచ్చగొట్టి కడియం శ్రీహరి ని మాదిగలకు దూరం చేయాలని రాజకీయ కుట్రతో వ్యవహరిస్తున్నారని ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం మంద కృష్ణ అని విమర్శించారు. కడియం శ్రీహరిని మాదిగల వ్యతిరేకి అని మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ కు టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఇదే కడియం శ్రీహరి వద్దకు వచ్చి ఏ బీ సి డి వర్గీకరణ పై మాట్లాడి చంద్రబాబును ఒప్పించి ఏ బీ సీ డీ వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీ లో చేసిన విషయం నీవు మరిచిన మాదిగ సమాజం మర్చిపొదని నీవు బీజేపీ ముసుగులో మాట్లాడు చున్నావని సమాజం గ్రహిస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు.

10 సంవత్సరాలుగా ఎన్నో కష్ట నష్టాలకు అర్చి కేసులకు భయపడకుండా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి యొక్కరిని కుటుంబ పెద్దగా కడుపులో పెట్టుకొని కాపాడు కుంటానని పోటీ తత్వంతో పని చేసి పరకాల నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జడ్పీటీసీలు వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని

# అంతర్ కళాశాల సాంస్కృతిక పోటీలు







**ఉస్మానియా విశ్వవిద్యాలయం:** ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర్ కళాశాల సాంస్కృతిక పోటీలు ఠాగూర్ ఆడిటోరియంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆయా కళాశాలల విద్యార్థి, విద్యార్థినులు సరికొత్త నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. 2023-2024 విద్యాసంవత్సరానికి గాను విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల మధ్య ఈ పోటీలను ఓయూ విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం నిర్వహిస్తోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్ మాట్లాడుతూ.... సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించటంతో పాటు సోదర భావాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల అంతర్గత సామర్థ్యం, ప్రతిభతో ఆయా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విభిన్న సాంస్కృతిక, నృత్య విన్యాసాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటారని వెల్లడించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శలు అలరించాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాయని వ్యాఖ్యానించారు. ఇందులో పాల్గొంటున్న విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఓఎస్టీ ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్ మాట్లాడుతూ.... విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే ఆవశ్యకతను వివరించారు. ఈ పోటీలలో శాస్త్రీయ నృత్యంతో పాటు జానపద, గిరిజన, దేశభక్తి, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు. ఆన్-ది-స్పాట్ పెయింటింగ్, మోనో యాక్టింగ్, ఎలోక్యూషన్తో సహా వివిధ రకాల కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని 167 కళాశాలల నుంచి దాదాపు 1150 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ఓయూ విద్యార్థి వ్యవహారాల డీన్, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ రాజెంద్ర నాయక్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాంలో ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, యువజన సంక్షేమ అధికారులు ప్రొఫెసర్ ఎం. మాధవి, ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏసీపీ జగన్



**ఓయూ :** గుండెపోటుతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి ఉస్మానియా యూనివర్సిటీ, నల్లకుంట పోలీసులు అండగా నిలిచారు. నిరుపేద అయిన హెూంగార్డు ఎం. సుధాకర్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. విధినిర్వాహణలో అధికారుల మన్నలను పొందు తున్నాడు. ఈ క్రమంలో ఆయనకు గత ఫిబ్రవరి 28న అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో అతను మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుతున్న ఏసీపీ జగన్ వెంటనే స్పందించారు. హెూంగార్డు కుటుంబానికి అండగా నిలువాలనుకున్నాడు. వెంటనే నల్లకుంట, ఓయూ పోలీస్ స్టేషన్ల పరిధిలల్లో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు కలిసి రూ. 2లక్షల 45 వేలను సేకరించారు. ఆ మొత్తం నగదును హెూగార్డు భార్య యమున కుటుంభ సభ్యులకు అందజేశారు. దీంతో పోలీస్ సిబ్బంది చేసిన సహాయానికి ఆమె కృతజ్ఞతలు చెప్పి కన్నీరు పెట్టుకున్నారు.

## కడియం కాంగ్రెస్ మాదిగల ద్రోహులు దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



**ఓయూ:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగలు 75% ఉండగా మాదిగ ఉపకులం బైండ్ల ఒక శాతం జనాభా లేని కడియం శ్రీహరి గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలుగుదేశం టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉప ముఖ్యమంత్రిగా ఎంపీగా ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా మాదిగలకు రావలసిన అన్ని పదవులు అనుభవించి 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని దూషించి ఒక్కసారి కూడా ఓటు వేయని కడియం శ్రీహరి పార్టీలో సభ్యత్వం లేని అతని కూతురు కావ్య తిరిగి మాదిగల అవకాశాలను కొల్లగొట్టడానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ముస్లిం భర్తను చేసుకొని వరంగల్ మాదిగల అవకాశాలను దెబ్బ కొట్టడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి వరంగల్ ఎంపీగా గెలవడానికి ప్రయత్నిస్తున్న కడియం శ్రీహరిని మాదిగలకు మూడు పార్లమెంటు స్థానాల్లో ఒకటి కూడా కేటాయించకుండా సుమారు కోటి మంది మాదిగల్ని అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా మాదిగల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాదిగ మరియు కాంగ్రెస్ ద్వారా దగాపడ్డ బీసీ కులాలకు పిలుపు ఇచ్చారు



## సమగ్ర పుస్తక పఠనం ద్వారానే

# రచనలు సాధ్యం

**: సోషియాలజిస్ట్ ప్రొఫెసర్ చింతా గణేష్**

**–ఓయూలో "పంచాయతీరాజ్ సిస్టం"పై పుస్తకం విడుదల–**

**ఓయూ :** సమగ్ర పుస్తక పఠనంతో పాటు క్షేత్ర పర్యటనతో వచ్చే దత్తాంశ సేకరణ ద్వారానే రీసెర్చ్ బుక్స్ అండ్ రీసెర్చ్ ఆర్టికల్స్ రాయడం సులభం అవుతుందని ప్రముఖ సోషియాలజిస్ట్ ప్రొఫెసర్ చింతా గణేష్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల లో బుధవారం ఓయూ సీనియర్ రీసెర్చ్ ఫెల్లో కత్తెరసాల శ్రీనివాస్ రచించిన " ఏ హిస్టరీ ఆఫ్ పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఇన్ ఇండియా" పుస్తకాన్ని ప్రొఫెసర్ చింతా గణేష్ తో పాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు, ఓయూ సోషియాలజీ హెడ్ ప్రొఫెసర్ పి. విష్ణు దేవ్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ బీనవేని షెఫర్డ్, సోషల్ వర్క్ డిపార్ట్ మెంట్ చైర్మన్ డాక్టర్ టి. శ్రీధర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చింతా గణేష్ మాట్లాడుతూ ఈ పుస్తకం అకడమిక్స్ పరంగానే కాకుండా పోటీ పరీక్షలకు సైతం ఉపయుక్తంగా ఉందని వివరించారు. మరి కొన్ని అంశాలను ఈ పుస్తకంలో చేర్చి రానున్న ఎడిషన్ లో ప్రచురించాలని రచయితకు ఆయన సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు మాట్లాడుతూ రీసెర్చ్ బుక్స్ రాసి పబ్లిష్ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ సోషల్ వర్క్ డిపార్ట్ మెంట్ బి ఓఎస్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్, నిజాం కళాశాల సోషియాలజీ డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ డి .తిరుపతి, డాక్టర్ సిహెచ్ పరంధాములు, ఓయూ సీనియర్ రీసెర్చ్ ఫెలోస్ వడ్లకొండ దివ్య, దీకొండ శాలిని, నిత్యానంద్, డాక్టర్ ధరావత్ కోట, విద్యార్థి నాయకులు ఉదయ్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు

కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవీ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా, పారద ర్శకం గా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపా లపల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు, తెలంగాణా కు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు తెరిచామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహి ంచాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ స్వాధీన పర్చుకున్నామని వివరించారు. రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు. మర్చి 16 వతేదీ నుండి ఇప్పటి వరకు 6022 మందిని బైండ్ ఓవర్ చేశామని తెలియచేసారు.

## ఛత్తీస్ఘడ్ ఎన్కౌంటర్లో

పి.సుందరరాజ్ తెలియజేస్తూ, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో ఇతి పెద్ద విజయమని అన్నారు. గంగలూరులో జరిగిన ఈ ఎన్కౌం టర్లో వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు పాల్గొన్నట్టు చెప్పారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో కొనసాగిన ఈ ఎన్కౌ ంటర్లో 13 మంది నక్సల్స్ హతమయ్యారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్టు సమాచారం ఉందన్నారు. ఎన్కౌంటర్ చోటుచేసుకున్న ప్రాంతం నక్సల్స్కు సురక్షిత ప్రాంతంగా ఉందని, గత మూడు నెలల్లో కొత్తగా 16 భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.

## వయనాడ్లో ...

బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడాలో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు.

## గొంతెడుతున్నా పట్టించుకోని కాంగ్రెస్

ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్యమంత్రికి సూచించారు. హైదరాబాద్లో నేడు ఎక్కడపడితే అక్కడ వాటర్ ట్యాంకర్లు కనిపిస్తున్నాయన్నారు. నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు. మూడు, నాలుగు రెట్లు అధికంగా చెల్లించి వాటర్ ట్యాంక్తో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొం దన్నారు. అందుకే కేసీఆర్ అంటే నీళ్లు, కాంగ్రెస్ అంటే కన్నీళ్లని తాము ఎప్పటినుం చో చెబుతున్నామని గుర్తుచేశారు. మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని చెప్పారు. అబద్ధాల పునాదులపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ధన వనరులను ఢిల్లీకి తరలిస్తున్న శ్రద్ధ జనవనరులను తరలించడంపై లేదన్నారు. ఇవాళ తాగునీళ్ల కోసం అడుక్కోవాల్సి దుస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. హైదరాబాద్లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయన్నారు. కాళేశ్వరంపై నోటికొచ్చినట్లు విషప్రచారం చేశారని, కేసీఆర్ జనగామ, సూర్యాపేట వెళ్లగానే అదే కాళేశ్వరం నుంచి జలాలను విడుదల చేశారని చెప్పారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి, మేడిగడ్డ మరమ్మతులు చేస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేదా అని ప్రశ్నించారు.

## తాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత

10 మంది ఐఏఎస్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించింది. జులై చివరి వరకు ఈ ప్రత్యేక అధికారులు సెలవు పెట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా జలాశయాలు, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తాగు అవసరాలకు మినహా సాగుకు ఎంతమాత్రం నీటిని ఇవ్వలేని పరిస్థితి (డెడ్ స్టోరేజి)కి చేరాయి. భూగర్భ జలమట్టాలు సైతం గత పదేళ్లలో ఎన్నడూ లేనిస్థాయిలో పడిపోయాయి. ఈ నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## కెటిఆర్ ఆలోచించి

అవాకులు, చెవాకులు పెలితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఎవరి తాటా ఎవరు తీస్తారో ముందు ముందు తెలుస్తుందని... మాదాక అవసరం లేదని ప్రజలే మీ తాటతీస్తారని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం సీఎం రేవంత్రెడ్డి పరిశీలిస్తున్నారని అన్నారు. తన ఫోన్తో పాటు తన సిబ్బంది, చివరకు డ్రైవర్ ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ల వల్ల బీఆర్ఎస్ నేతలే రాజకీయ లబ్ధి పొందారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ సభా ప్రాంగణం నుంచి తెలంగాణ జనజాతర సభా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ ఈ సభలో పాల్గొం టారని చెప్పారు. ఈ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని అన్నారు. జూన్ 6వ తేదీన రాహుల్ ప్రధానమ ంత్రిగా ప్రమాణం చేయబోతున్నారనడానికి ఈ సభ సాక్ష్య ంగా నిలవాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారం టీలతో పాటు ఇవ్వని ఎన్నో హామీలు తెలంగాణలో అమ లు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం భద్రాచలంలో ప్రారంభించా మన్నారు. తెలంగాణ పరిస్థితిపై శ్వేత పత్రం ద్వారా వివరాలు వెల్లడించా మన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్తో లక్ష కోట్లు అవినీతి చేశారని మండిపడ్డారు.

## నూతన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులను సన్మానించిన మంద కృష్ణ మాదిగ

**వరంగల్ ప్రతినిధి** వరంగల్ బార్ అసోసియేషన్ లో నూతనంగా ఎన్నికైన కమిటీలో అత్యధిక మెజారిటీతో గెలిచిన కార్యవర్గ సభ్యులు (ఈసీ మెంబర్ ) పెండ్యాల అనిల్ కుమార్ ని లేడీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కే గోపిక రాణి ని బుధవారం రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగ శాలువాల తో సన్మానించి అభినందించడం జరిగింది..తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి పెండ్యాల అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంయల్యఫ్ జిల్లా అధ్యక్షులు కొంగర పూర్ణ చందర్, సీనియర్ న్యాయవాదులు ఆర్ అమృతరా.

## వరంగల్ పార్లమెంట్ సీటు మళ్ళీ మహిళ కేనా .బీఆర్‌యస్ పార్టీ

**వరంగల్ :** వరంగల్ మొదట బి ఆర్ యస్ పార్టీ కడియం కావ్యకు ఇచ్చింది..ఆమె ఆ పార్టీ కే రాజీనామ చేసి ,పార్టీ సభ్యత్వం రద్దుచేసుకుంది. అందుకే ఏది ఏమైనా మళ్ళీ మహిళనే నిలపెట్టి కాంగ్రెస్ పార్టీ నుండి నిలపడిన కావ్య ను ఓడించాలని బి ఆర్ యస్ పార్టీ నిర్ణయం. ????. మళ్లీ ఆలోచన లో...???నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి అయిన పెద్ద స్వప్నను బరిలోకి దింపాలని గులాబీ బాస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నల్లబెల్లి మండలం నుంచి జెడ్పీటీసీగా గెలిచిన స్వప్న ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఉద్యమకారులతో పాటు కేయూ జేఏసీ నేతలు కూడా సపోర్ట్ చేస్తారని కేసీఆర్ భావిస్తున్నారు. గతంలో స్వప్న ఎంపీ టికెట్ ఆశించారు.. అయితే పార్టీ కడియం కావ్యకు కేటాయించడంతో తప్పుకున్నారు. ఇప్పుడు కావ్య తప్పుకోవడంతో స్వప్నకు అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. కాగా, వరంగల్ స్థానం నుంచి తాటికొండ రాజయ్య పేరు కూడా వినిపిస్తోంది.

## అనుమతులు లేని వాటర్ ప్లాంట్ లకు పెనాల్టీ

### 4 వాటర్ ప్లాంట్ లకు రూ.80 వేల జరిమానా....







బల్దియా 03 ఏప్రిల్ 2024 : నిబంధనలకు విరుద్ధం గా ఎలాంటి అనుమతులు లేకుండా నగరం లో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ ల పై బల్దియా శానిటేషన్ అధికారులు కొరడా ఝులిపించారు.

బుధవారం బల్దియా పరిధి లోని సుమారు 50 వాటర్ ప్లాంట్‌లలో ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ నేతృత్వం లో తనిఖీలు నిర్వహించి నీటి స్వచ్ఛత ప్రమాణాలు పాటించని ప్లాంట్ లు, అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న, ల్యాబ్ నివేదికలను సక్రమం గా నిర్వహించ నందుకు నోటీసులు జారీ చేసినట్లు ముఖ్య ఆరోగ్యాధికారి తెలిపారు.ఈ సందర్భం గా నగర పరిధి లోని గోకుల్ నగర్, ఇందిరా నగర్ గోపాల్‌పూర్ ప్రాంతాల్లోని 4 వాటర్ ప్లాంట్‌లను సందర్శించిన నేపథ్యం లో నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్‌లకు కమీషనర్ ఆదేశాల మేరకు రూ.80,000/- జరిమానా విధించి నోటీసులు జారీ చేయడం జరిగిందని, నోటీసులు స్వీకరించిన వాటర్ ప్లాంట్ నిర్వాహకులు 7 రోజుల్లో అనుమతులు పొందాల్సి ఉంటుందని, అనుమతులు పొందని వాటర్ ప్లాంట్‌లపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టడం తో పాటు అట్టి ప్లాంట్ లను మూసి వేయడం (సీజ్) జరుగుతుందని సి ఎం హెచ్ ఓ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్ గోల్కొండ శ్రీను జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో మంద కృష్ణ మాదిగ మీడియా సమావేశం

**హన్మకొండ :** హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో మంద కృష్ణ మాదిగ మీడియా సమావేశం
మంద కృష్ణ మాదిగ కామెంట్స్ :

కడియం శ్రీహరి తోటి నాయకుల ఎదుగుదలను జీర్ణించుకోలేరు తాటికొండ రాజయ్య ఎదుగుదలకు.. ఆరూరి రమేష్ పసునూరి దయాకర్ ఎదుగుదలను అడ్డుకున్నాడు

కడియం కావ్య భవిష్యత్ గురించి ఆలోచన చేస్తున్నాడు.... తప్ప సమాజం భవిష్యత్ కోసం ఏ రోజు ఆలోచన చేయాలే ఏ పార్టీలో ఉన్న మాదిగ సామాజిక వర్గాన్ని కడియం శ్రీహరి అనిచివేశారు



భారాసలో సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ఎంపీ టికెట్ రాకుండా అడ్డుకుంది నిజం కాదా
రేవంత్ రెడ్డికి కడియం శ్రీహరి తెదేపాలో మంచి సాన్నిహిత్యం ఉంది
అందుకే కడియం కావ్య కు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ టికెట్ దక్కింది
కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేని కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారు
పీపుల్స్ వార్ నుంచి కడియం శ్రీహరిని హెచ్చరిస్తే.. ఆ నాడు ఎంఆర్పీఎస్ అడ్డుకుంది నిజం కాదా. అన్ని వర్గాల మద్దతు ఉన్న ఏకైక పార్టీ ఎంఆర్పీఎస్
కడియం శ్రీహరి ఎంఆర్పీఎస్ కు చేసింది గోరంత... లాభ పడింది కొండంత
గతంలో తెదేపా నుండి పోటీ చేస్తే ఎంఆర్పీఎస్ మద్దతు ఇచ్చింది నిజం కాదా
1996 /97 లో మాదిగ ఉద్యమంను దెబ్బ తీసింది కడియం శ్రీహరి

## భద్రకాళి అమ్మవారి సాక్షిగా అభివృద్ధిపై ప్రమాణానికి సిద్ధమా

**10 ఏళ్ల జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాం**
**నాలుగు నెలల్లో మీరు తీసుకొచ్చిన నిధులెన్ని**
**ప్రారంభించిన పనులకే మీరు మళ్లీ**
**కొబ్బరికాయలు కొడుతున్నారు**
**నిజాలు మాట్లాడండి...**
**అబద్ధ ప్రచారాలను ఇకనైన ఆపండి**



**వరంగల్ :** భద్రకాళి మాఢ వీధులు, కాళోజీ కళాక్షేత్రం, నాలాల విస్తర్ణ, అభివృద్ధికి కోట్ల నిధులు తెచ్చింది మాజీ చీఫ్ విప్, నాటి పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్
రాష్ట్ర అధికార చిహ్నమైన వరంగల్ కీర్తి కిరీటం కాకతీయ కళాతోరణాన్ని సీఎం రేవంత్ తొలగిస్తామంటే నాయినికి ఎందుకు మాట్లాడలేదుబీఆర్ఎస్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావుబాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి విలేకరుల సమావేశం
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులకే నాయిని రాజేందర్ రెడ్డి మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని, దమ్ముంటే ఎవరు నగర అభివృద్ధికి ఏం చేశారో చెప్పేందుకు భద్రకాళి అమ్మవారి సాక్షిగా చర్చకు సిద్ధమా అని, అభివృద్ధి చేశామని ప్రమాణానికి సిద్ధమా అని బీఆర్ఎస్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు సవాలు విసిరారు. ఆయన బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఉదయం మాట్లాడారు. ఈ సందర్భంగా ఇండ్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భద్రకాళి మాఢ వీధులకు 30 కోట్లు, కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి 75 కోట్లు, నాలాల అభివృద్ధికి 200 కోట్ల నిధులు తెచ్చింది మాజీ చీఫ్ విప్, నాటి పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అని వివరించారు. అంతేకాకుండా నయీంనగర్ నాలా విషయంలో దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఈ సందర్భంలో ఆయననపై ఆరోపణలు చేసి, నాలాల విస్తర్ణను అడ్డుకున్న వారిపై కోర్టు కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు వేల కోట్లు నిధులు తెచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10 ఏండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

**నాయిని... నాలుగు నెలల్లో మీరు తెచ్చిన నిధులెన్నీ...**
పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన నాయిని రాజేందర్ రెడ్డి నాలుగు నెలల్లో తెచ్చిన నిధులెన్నీ, ఇంకా ఏ నిధులు తెచ్చారో ప్రజలకు తెలపాలని ప్రశ్నించారు. నూతన ప్రభుత్వ సమాచారం ప్రకారం ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటాలో వచ్చిన నిధులు 10 కోట్లకు మించలేదని, ఆ నిధులతోనే నగరాన్ని మొత్తాన్ని అభివృద్ధి చేసినట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇకనైనా అబద్ధాలు చెప్పడం మానాలని, మందికి పుట్టిన బిడ్డను మీ బిడ్డ అనుడు మానుకోండని హితవు పలికారు. నగర అభివృద్ధికి వేల కోట్లు నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. నాయినికి దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అంతేకాని ప్రారంభించిన పనులనే మళ్లీ ప్రారంభించడం, శిలాఫలకాలను ఏర్పాటు చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. అభివృద్ధి సూచికలైన శిలాఫలకాల ధ్వంసపు చర్యలను మానుకోవాలని హితవు పలికారు. నాయినికి దమ్ముంటే రాష్ట్ర అధికార చిహ్నమైన వరంగల్ కీర్తి కిరీటమైన కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామంటే దాని మీద ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, చెన్నం మధు, ఇమ్మడి రాజు లోహిత, రాజు నాయక్, బొంగు అశోక్ యాదవ్, దేవరకొండ విజయ లక్ష్మీ సురేందర్, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, రాష్ట్ర నాయకులు వీరేందర్, శ్రీధర్ రావు, ఉపేందర్, చాగంటి రమేష్, రఘు, పాల్గొన్నారు.

## వరంగల్ పాతగ్రేన్ మార్కెట్ దయానందకాలనీ లోని శ్రీరత్న గర్భగణపతి దేవాలయం లో శ్రీరత్నగర్భ గణపతి స్వామి వారి వార్షిక మహోత్సవము






**వరంగల్:** వరంగల్ పాతగ్రేన్ మార్కెట్ దయానందకాలనీ లోని శ్రీరత్న గర్భగణపతి దేవాలయం లో శ్రీరత్నగర్భ గణపతి స్వామి వారి వార్షిక మహోత్సవము దివి: 04-04-2023 గురువారం నుండి 05-04-2024 శుక్రవారము వరకు కార్యక్రమాలు జరుగునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరిన ఆలయ ప్రధాన అర్చకులు కురవి రాజేశ్వరశర్మ...

## తెలంగాణలో డీఎస్సీ పరీక్ష దరఖాస్తుల గడువు పొడిగింపు

**హైదరాబాద్:ఏప్రిల్ 03** తెలంగాణలో డీఎస్సీ పరీక్ష కు దరఖాస్తుల గడువును విద్యాశాఖ పొడిగించింది. తొలుత ప్రకటించిన షెడ్యూ ల్ ప్రకారం ఆన్‌లైన్ అప్లికేష న్లకు నేటితో గడువు ముగిసింది. అయితే దీనిని జూన్ 20 వరకు పొడిగించింది.దీంతో అభ్యర్థులు రూ.100 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించి జూన్ 20వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. అలాగే డీఎస్సీ పరీక్ష తేదీలను ఖరారు చేశారు.జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వచ్చింది.ఇందులో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నా యి. 727 భాషా పండితు లు, 182 పీఈటీలు, 6508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేష న్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి..

## 1వ తరగతి నుంచి 9 వ తరగతి విద్యార్థులకు పరీక్షలు

**హైదరాబాద్:ఏప్రిల్ 03**
తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు ఏప్రిల్ 8 నుంచి సమ్మేటివ్ అసెస్ మెంట్ (ఎస్‌ఏ)-2 పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది.
రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యా ర్థులకు ఏప్రిల్ 8 నుంచి 19వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.
ఏప్రిల్ 8, 10, 13, 15 తేదీల్లో 1 నుంచి 5వ తరగతి వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు.
ఇక 6 నుంచి 8 తరగతుల పరీక్షలు ఏప్రిల్ 8, 10, 13, 15, 16, 18 తేదీల్లో జరగ నున్నాయి. ఒక్క 9వ తరగతి విద్యార్థు లకు మాత్రం ఏప్రిల్ 19 వరకు పరీక్షలు కొనసాగను న్నాయి....

## సామాజిక పింఛన్ దారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి:- సిపిఐ



**నంద్యాల జిల్లా** : ష్ట్రవ్యాప్తంగా సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఫించన్ పంపిణీ పై ఎలాంటి సమాచారం లేకపోవడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని పెన్షన్ల పంపిణీ పై లబ్ధిదారులకు సమాచారం ఇవ్వటానికి ప్రభుత్వం గ్రామ మరియు పట్టణాల యందు మైక్ ద్వారా సమాచారం ఇవ్వాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి ,సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు స్థానిక నందికొట్కూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత వల్ల వడ దెబ్బలకు గురికాకుండా సామాజిక పెన్షన్ దారులకు సచివాల దగ్గర మౌలిక వసతులు అయిన త్రాగునీరు, టెంట్ హౌస్ ,కుర్చీలు మెడికల్ కిట్ లు ఉంచాలని వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటి దగ్గరనే ఫించన్ పంపిణీ చేయాలన్నారు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డి గారు నేటి నుంచే సచివాలయాల దగ్గర టెంట్లు, త్రాగునీటి సౌకర్యం ఇతరత్ర కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కృతజ్ఞతలు చేసిన సిపిఐ నాయకుల

## కొలిమిగుండ్ల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు...



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2,**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దని పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, నాగార్జున రెడ్డి, వెంకట్రాముడు, ప్రసాద్ ఇంకా తదితరులు కలిసి ఎంపీడీవో సాయి కృష్ణకు వినతిపత్రాన్ని మంగళవారం నాడు అందజేశారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### ఎపికి చెందిన తల్లీకూతుళ్ల మృతి

**అమరావతి,ఏప్రిల్3:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఏపీవాసులు మృతిచెందారు. ఓరెగాన్ రాష్ట్రంలో ఆగివున్న మరో వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏపీకి చెందిన ఆరేళ్ల పాపతోసహా ఆమె తల్లి అక్కడికక్కడే మృతిచెందారు..మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతులు కక్కెర గీతాంజలి, ఆమె ఆరేళ్ల చిన్నారిగా గుర్తించారు. గాయపడిన ఇద్దరు నరేష్ నాయుడు, అతని కుమారుడుగా గుర్తించారు. ఈ ప్రమాదం మార్చి 30 న జరిగినట్లు తెలుస్తోంది
. గీతాంజిలి, నరేష్ నాయుడు ఇద్దరు ఆంధ్రప్రదేశ్ లోని కొనకంచి గ్రామానికి చెందినవారు. ఇద్దరు సాఫ్ట్ వేర్లుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ప్రమాదంలో గీతాంజిలి, ఆమె కుమార్తె ప్రాణాలు కోల్పోయారు. నరేష్ నాయుడు, కుమారుడు చికిత్స పొందుతున్నట్లు అమెరికన్ పోలీసులు తెలిపారు. సౌత్ మెరిడియన్ రోడ్డులో ఆగివున్న మరో వాహనాన్ని చూడకుండా డ్రైవ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఓరెగాన్ పోలీసులు వెల్లడించారు. కుటుంబం మొత్తం కారులో టెంపుల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్ పేట, ఏప్రిల్ 3** : శ్రీ పెద్దమ్మ తల్లి ఆలం వద్ద ఘనంగా అన్నదానం చేశారు. బుధవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొంపల్లి కి చెందిన కీర్తిశేషులు బొమ్మిడి శంకర్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మిల కుమారుడు సూర్య కరణ్ రెడ్డి ధర్మపత్ని లావణ్య రెడ్డి, ఆదిత్య రెడ్డి, అద్విత్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ప్రాజెక్ట్ ప్రదర్శన నిర్వహించారు





**శామీర్ పేట, ఏప్రిల్ 3 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ప్రాజెక్ట్ ప్రదర్శన నిర్వహించారు. శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ (జగద్గిరిగుట్ట) కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల కంప్యూటింగ్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రాస్బెరి పై ఫౌండేషన్(ఆర్ పి ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ ప్రదర్శన కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చేపట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నిరూప ముఖ్య అతిథిగా విచ్చేసి తిలకించారు. ఈ ప్రదర్శనను తిలకించిన పలువురు విద్యార్థులను ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ప్రోగ్రాం దివ్య జోసెఫ్, సీనియర్ లెర్నింగ్ మేనేజర్ మమత, అతిధి పుష్ప యాదవ్, ఆర్పిఎఫ్ స్టాఫ్ రోహన్, శ్వేత, స్వప్న, కాత్రిన్, ఆదర్శ్, జాన్, వాసు, సూరజ్, శామీర్ పేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మల్లారెడ్డి, కిష్టాపూర్ లోని తెలంగాణా గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పై గెలవలేమని భయపడ్డ బిఆర్ఎస్ పార్టీ

## ఈటల రాజేందర్ పై చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించిన బిజెపి నాయకుడు భవనాసి శ్రీనివాస్



**శామీర్ పేట, ఏప్రిల్ 3** మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తా లో సీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి లు అనుచిత వాక్యాలను చేసినందుకు శామీర్ పేట మండల బిజెపి సీనియర్ నాయకుడు భవనాసి శ్రీనివాస్ బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి, బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు గట్టి పోటీ ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు భయాందోళన చెందుతున్నారన్నారు. హుజరాబాద్, గజ్వేల్ లో ఓడిపోయి ఈటల రాజేందర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు పోటీ చేసేందుకు వచ్చాడని కేటీఆర్, మల్లారెడ్డిలు ఈటెల రాజేందర్ కు కనీసం క్యాడర్ లేదని ఎక్కడ ఓడిపోతామని ఈటెల రాజేందర్ పై గెలవలేమని భయపడి అనుచిత వాక్యాలు చేశారని అన్నారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థిగా మల్లారెడ్డి కుమారునికి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం టికెట్టు ఇస్తారని ప్రచారాలు జరిగినప్పటికీ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ బరిలో ఉన్నాడని తెలుసుకొని ఓటమి పాలైతామని మల్లారెడ్డి గ్రహించి కుమారునికి కాకుండా రాగిడీ లక్ష్మారెడ్డికి టికెట్ ఇప్పించాడని ఆయన పేర్కొన్నారు. ఇలా భయపడుతూ ఈటల రాజేందర్ ను ఓడించాలని ఇలాంటి అవాకులు, చవాకులు చేస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు అందరూ దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే భారతదేశానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారని, అందుకు బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించలని ప్రజలు చూస్తున్నారని ఆయన తెలిపారు.

# ముగిసిన గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రత్యేక ఎన్ ఎస్ ఎస్ శిబిరం

**గజ్వేల్, ఏప్రిల్ 03 :** గజ్వేల్ మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్ ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన భారత ప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజ స్థితిగతులను మార్చడానికి జాతీయ సేవా పథకం ఎంతగానో తోడ్పడుతుందని, అందరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని హితవు పలికారు. జాతీయ సేవా పథకం ద్వారా మన ప్రవర్తనలో మంచి మార్పులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చిన మాజీ స్టేట్ లైసన్ ఆఫీసర్ శంకరయ్య హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మనం అభివృద్ధి చెంది సమాజాన్ని అభివృద్ధి పథంలోకి మనమే తీసుకు వెళ్ళాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సవీన్ సౌధ,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్,




అధ్యాపకులు ఓం ప్రకాశ్, సుంచు రాజు, లావణ్య, తిరుపతి, గ్రామస్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం అంతటా తన మార్కెట్ ను విస్తరించనున్న

# ప్రీమియం ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ బస్ బ్రాండ్ 'న్యూగో'

### న్యూగో ఇప్పుడు బహుళ కొత్త మార్గాలను ప్రారంభించడంతో భారతదేశం అంతటా 100కు పైగా నగరాలకు సేవలు అందిస్తోంది

ముంబై, ఏప్రిల్ 03, :

గ్రీన్‌సెల్ మొబిలిటీ, స్థిరమైన మాస్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉంది, దాని ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్ న్యూగో కోసం దాని కార్యకలాపాల యొక్క గణనీయమైన విస్తరణను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. తన పర్యావరణ అనుకూలమైన మరియు సౌకర్యవంతమైన సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి వ్యూహాత్మక చర్యగా, న్యూగో ఇప్పుడు భారతదేశం అంతటా 100కు పైగా నగరాలు మరియు బహుళ మార్గాల్లో సేవలను అందిస్తోంది, ఇంటర్‌సిటీ ట్రావెల్ సెగ్మెంట్‌లో దాని అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది. భారతదేశం అంతటా కొత్తగా ప్రారంభించబడిన మార్గాలు: ఢిల్లీ – సిమ్లా – ఢిల్లీ, గుర్గావ్ – చండీగఢ్ – గుర్గావ్, ఢిల్లీ – రిషికేశ్ – ఢిల్లీ, ఢిల్లీ – అమృతసర్ – ఢిల్లీ, చండీగఢ్ – అమృతసర్ – చండీగఢ్, చండీగఢ్ – డెహ్రాడూన్ – చండీగఢ్, విజయవాడ – వైజాగ్ – విజయవాడ, బెంగుళూరు – సేలం – బెంగుళూరు, బెంగుళూరు – తిరుచ్చి – బెంగుళూరు. మిస్టర్ దేవేంద్ర చావ్లా, ఎండి, సీఇఓ, గ్రీన్‌సెల్ మొబిలిటీ, ఇలా అన్నారు, "దేశవ్యాప్తంగా న్యూగో సేవలను విస్తృతంగా విస్తరించనున్నామని ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. పర్యావరణ అనుకూలమైన, మరియు సాంకేతికతతో నడిచే మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా నగరాంతర ప్రయాణాన్ని మెరుగుపరచాలనే మా లక్ష్యంతో ఈ వ్యూహాత్మక చర్య చక్కగా సరిపోతుంది. కొత్త




మార్గాలు మరియు సౌకర్యాల ప్రవేశంతో, మేము టెయిల్‌పైప్ ఉద్గారాలను తగ్గించడానికి మరియు అందరికీ పచ్చని భవిష్యత్తును నిర్ధారించడానికి చురుకుగా సహకరిస్తూ మా అతిథులకు ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాము." న్యూగో, గెస్ట్ సెంట్రిసిటీ మరియు కంఫర్ట్‌కి ప్రాధాన్యతనిస్తుంది, కార్పొరేట్ మరియు విహారాన్ని ఇష్టపడే ప్రయాణీకులకు నమ్మకమైన మరియు సంతోషకరమైన అనుభవాన్ని అందిస్తుంది. సంవత్సరమంతా పనిచేసే బస్సుల విస్తృత షెడ్యూల్ మరియు నగరాల్లో బహుళ బోర్డింగ్ పాయింట్లతో, న్యూగో తన అతిథులకు అసమానమైన సౌలభ్యాన్ని మరియు సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ కొత్త రూట్‌లలోని ప్రయాణికులు గొప్ప ప్రయాణాన్ని ఆశించవచ్చు, అక్కడ వారు తమ సౌకర్యవంతమైన సీట్లలో విశ్రాంతిగా కూర్చొని, శుభ్రమైన, క్రిమిసంహారక టిష్యూలు మరియు నీటి సీసాలు అందించబడతాయి మరియు న్యూగో యొక్క శబ్దం లేని ఏసీ ఎలక్ట్రిక్ బస్సులలో నిర్మలమైన ప్రయాణంలో మునిగిపోతారు. న్యూగో అతిథుల కోసం తన బస్సులో ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపరిచింది, ఇక్కడ బ్రాండ్ సౌకర్యవంతమైన మరియు ఆందోళన-రహిత అనుభవాన్ని నిర్ధారించడానికి ఫుడ్ బాక్స్‌లను అందించడంలో భాగంగా పైలట్ టెస్టింగ్ ప్రారంభించింది. ఈ సెలవు సీజన్‌లో న్యూగో తన అతిథులందరికీ రిటర్న్ టిక్కెట్ బుకింగ్‌లపై అదనపు తగ్గింపును కూడా అందిస్తోంది. సురక్షితమైన మరియు స్థిరమైన ప్రయాణం కోసం ప్రాధాన్యత ఎంపికగా ఉంచబడింది, న్యూగో భద్రతా లక్షణాల శ్రేణితో దాని స్థాయిని ఎక్కువగా సెట్ చేస్తుంది. వీటిలో సిసిటీవీ నిఘా, డ్రైవర్ బ్రీత్ ఎనలైజర్లు, డ్రైవర్ పర్యవేక్షణ వ్యవస్థలు మరియు వేగ పరిమితి తనిఖీలు వంటి పటిష్టమైన చర్యలు ఉన్నాయి. అత్యంత భద్రతను నిర్ధారించడానికి, న్యూగో యొక్క కోచ్‌లపై మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ తనిఖీలతో పాటు 25 ఖచ్చితమైన భద్రతా తనిఖీలు చేయబడుతాయి. ముఖ్యంగా సురక్షితమైన ప్రయాణాన్ని కోరుకునే మహిళా ప్రయాణికులకు భద్రతపై ఈ దృష్టి న్యూగోని విశ్వసనీయ ప్రయాణ సహచరుడిని చేస్తుంది.

ఈ కొత్త రూట్లలో ప్రయాణానికి టిక్కెట్‌లను NueGo అధికారిక వెబ్‌సైట్ (https://nuego.in/) ద్వారా లేదా iOS మరియు ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్న NueGo యాప్ ద్వారా సౌకర్యవంతంగా బుక్ చేసుకోవచ్చు.

# పాలీసెట్-24 ఉచిత శిక్షణకు అనూహ్య స్పందన : ప్రిన్సిపల్ పి.గురుమూర్తి రెడ్డి



**మైదుకూరు, ఏప్రిల్ 03 :**
కడప జిల్లా, మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మార్చి 28వ తేదీ న ప్రారంభమైన పాలిసెట్-24 ఉచిత శిక్షణ కు అనూహ్య స్పందన లభిస్తుందని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.గురుమూర్తి రెడ్డి స్థానిక మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు 10 మందితో ప్రారంభమైన ఉచిత కోచింగ్ క్లాసులు ఒక వారం తిరగకముందే 65 మంది కి పెరిగారని ఆనందం వ్యక్తం చేశారు. తమ కళాశాలకు చెందిన అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది యొక్క నాణ్యమైన బోధన వల్లే స్పందన బాగుంది అని అన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో ఉచిత శిక్షణ తరగతులకు హాజరవుతున్నారని అన్నారు. పాలీసెట్-24 ఉచిత శిక్షణ పాలీసెట్ తో పాటు అనేక పోటీ పరీక్షలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉచితంగా మెటీరియల్ కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తాను గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం బోధిస్తు న్నానని తెలిపారు.పై ఉచిత శిక్షణ ఏప్రిల్ 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.పై కార్యక్రమంలో అధ్యాపకులు థామస్ (భౌతిక శాస్త్రం), శాలిని (రసాయన శాస్త్రం), సుభాష్ చంద్ర (గణిత శాస్త్రం), పవన్ కుమార్ (గణితశాస్త్రం), శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ విధ్వంసంతో ఉష్ణోగ్రతల్లో మార్పు

## ఎప్పుడూ లేనంతగా రికార్డుస్థాయి ఎండలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది. రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు.

పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలి

## కోటగిరిలో రైతుల రాస్తారోకో

**నిజామాబాద్,ఏప్రిల్3:** కాంగ్రెస్ ప్రభుత్వం సాలబిల్లులు చెల్లించడం లేదంటూ నిరసన వ్యక్తమవు తున్నది. గత మూడు నెలల నుంచి పాడి రైతులకు విజయ డెయిరీ బిల్లులు చెల్లించడం లేదంటూ నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో బోధన్ -బాన్సువాడ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుబంధంగా నడుస్తున్న విజయ డెయిరీ గతంలో ఎప్పుడు బిల్లులు చెల్లింపు విషయంలో ఇంత జాప్యం జరగలేదన్నారు. సకాలంలో డబ్బులు అందాయని రైతులు గుర్తు చేశారు. నెలనెలా డబ్బులు చెల్లించకపోవడంతో ఈఎంఐలు కట్టుకోవడానికి పాడి బర్ల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. బిల్లులు చెల్లించేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల ఆందోళనతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# 108 వాహనంలో గర్భిణి డెలివరీ

## సాయం చేసిన సిబ్బంది..తల్లీబిడ్డా క్షేమం

**పెద్దపల్లి,ఏప్రిల్3:** పురిటినొప్పులతో ఉన్న గర్భిణిని దవాఖానకు తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ప్రసవంచేసి..తల్లి, బిడ్డను కాపాడారు. ఈ సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. ధర్మారం మండలం శాయంపేట గ్రామానికి చెందిన మైస సోనియా(24) పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి 9గంటలకు మేడారం ప్రభుత్వ దవాఖానలో చేరింది.అక్కడ డెలివరీ కాకపోవడంతో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. మేడారం నుంచి పెద్దపల్లి జిల్లా మాతా శిశు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లో నొప్పులు అధికమయ్యాయి. వెంటనే 108 సిబ్బంది ఈఆర్సీపీ డాక్టర్ సూచన మేరకు అంబులెన్స్‌లోనే డెలివరీ చేశారు. సోనియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వీరిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు దవాఖానకు తరలించారు. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. కాగా, 108 సిబ్బందికి సోనియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రేన్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి

**మహబూబాబాద్,ఏప్రిల్3:** మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్రేన్ వైర్ తెగి పూడిక మట్టి మీదపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నర్సింహులపేట మండలం నరసింహాపురం బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని పత్ని తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తండాలోని ఓ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైరు తాడు తెగి పూడిక మట్టి మీద గుగులోతు రవి (40 ) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. రవి మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# హుండీలో చేయిపెట్టి దొరికి పోయాడు

## దొంగతనం చేస్తూ పట్టుబడ్డ దొంగ ఉద్యోగి

**కామారెడ్డి,ఏప్రిల్3:** పనిచేస్తున్న గుడిలోనే దొంగతనం చేయాలనుకున్న వ్యక్తి. దురదృష్టవశాత్తు దొరికిపోయాడు. దొంగతనం చేస్తుండగా హుండీలో చెయ్యి ఇరుక్కుపోవడంతో దొరికిపోయాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలో జరిగింది. మండలంలోని రామేశ్వరపల్లిలో ఉన్న మాసుపల్లి పోచమ్మ ఆలయంలో సురేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను హుండీలో ఉన్న డబ్బును ఎత్తుకెళ్లాలని దురాలోచన చేశాడు. మంగళవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించాడు. హుండీ పైభాగాన్ని ధ్వంసం చేసి అందులోనుంచి డబ్బును బయటకు తీయడానికి ప్రయత్నించాడు. అయితే చెయ్యి అందులో ఇరుక్కుపోవడంతో తీయడానికి శ్రమించాడు. ఎంతకూ అది బయటకు రాకపోవడంతో అలాగే ఉండిపోయాడు. ఉదయం అతడిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## బాష్యం బ్లూమ్స్ పాఠశాల ముందు

# విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

- ఇష్టా రీతిగా ఫీజులు వసూలు
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- బోదిబొమంటున్నా తల్లిదండ్రులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యా శాఖ అధికారులు









**ఎల్బీనగర్, ఏప్రిల్ 03 :** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ బాష్యం బ్లూమ్స్ ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ రోజు రోజుకి అధిక పీజుల దోపిడీకి అడ్డు అదుపులేకుండా పోతుందని వ్యాపార ధోరణితో యాజమాన్యం వ్యవహారిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షల మారుతుందని, నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమయ్యారని, అంతే కాకుండా 25శాతం అధిక పీజులను పెంచారాని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. హయత్ నగర్ లోని బాష్యం బ్లూమ్స్ పాఠశాల సిబ్బంది అధిక పీజులను చెల్లించాలని పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులను వేదించడంతో విసిగిపోయిన తల్లి దండ్రులు బుధవారం పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు మాట్లాడుతూ పీజుల పేరుతో పదే పదే ఫోన్ లు చేసి ముందే పీజులు చెల్లించాలని వేధింపులకు గురిచేస్తున్నారని, పీజు కట్టకుంటే ఎక్జామ్ రాయనివ్వడం లేదని తెలిపారు.విద్యా సంవత్సరం మొదలైతే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. త్వరలోనే పై అధికారులకు పిర్యాదు చేస్తామని తల్లిదండ్రులు పేర్కొన్నారు.ప్రవేట్ విద్య సంస్థ లు ఇష్టా రీతిన పీజులను వసూళ్ళు చేస్తున్నాయని, ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువులకే కర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది, ప్రవేట్ విద్య సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు.ప్రవేట్ విద్యా సంస్థల విద్యా దోపిడీని నియంత్రించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజల్లో విమర్శలు వెళువెత్తున్నాయి. యాదేచ్చగా దోపిడీకి పాల్పడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. దింట్లో ప్రవేట్ పాఠశాలలు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. నోటీసు బోర్డుపై పాఠశాల పీజుతో పాటు పరీక్ష పీజులను ప్రదర్శించాల్సి ఉన్నా కానీ అది అమలుకావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యా హక్కు చట్టాన్ని ప్రవేట్ పాఠశాలలు అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.పై విషయంపై సంబంధిత అధికారి పాఠశాలకి సంబందించిన అన్ని అనుమతుల వివరాలు , పీజుల వివరాలు 25శాతం ఉచిత సీట్ల వివరాలు తెలపాలని నిబంధనలకు లోబడి నడుచుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు.విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 9నుంచి ఇంద్రకీలాద్రిపై ఉగాది ఉత్సవాలు

## 9 నుంచి 18 వరకు ప్రత్యేక పుష్పార్చనలు

## బ్రోచర్ విడుదల చేసిన ఇవో

**విజయవాడ,ఏప్రిల్ 3:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ దేవాలయంలో ఈనెల 9 నుంచి క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ప్రారంభంకానున్నట్లు దుర్గగుడి ఈవో రామారావు వెల్లడించారు. బుధవారం చైత్ర మాస బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఈవో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 9వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ప్రత్యేక పుష్పార్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉగాది రోజున మధ్యాహ్నం 3 గంటలకు పంచగ శ్రవణం జరుగుతుందన్నారు. తంగిరాల ప్రభాకర్ సిద్దాంతి పంచగా శ్రవణాన్ని పఠిస్తారని అన్నారు. సాయంత్రం 6 గంటలకు వెండి రథం నగర ఉత్సవానికి వెళ్తుందన్నారు. ఉగాది రోజు ఆర్జిత సేవలు కొన్ని నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఉగాది రోజున ఉదయం 8 గంటల నుంచి దుర్గమ్మ దర్శనాలు ప్రారంభం అవుతాయన్నారు. ఏప్రిల్ 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వసంత నవరాత్రి ఉత్సవాలలో దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పుష్పార్చన సేవలు ఉంటాయన్నారు. వసంత నవరాత్రి ఉత్సవాలలో దుర్గా మల్లేశ్వర స్వామివార్లకు పుష్పాలు సమర్పించాలనుకునే వారు ఒక రోజు ముందుగా తెలియజేయాలని ఈవో విజ్ఞప్తి చేశారు. 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల చైత్రమాస బ్రహ్మోత్సవ కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు వాహన సేవలు ఉంటాయన్నార. ఈ నెల 22 న రాత్రి 10.30 నిముషాలకు శ్రీ దుర్గా మల్లేశ్వర దివ్య కల్యాణమహోత్సవం జరుగుతుందన్నారు. 24న ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి.. సాయంత్రం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లకు పవిత్ర క్రుష్ణానదిలో తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దుర్గగుడి ఈవో రామారావు పేర్కొన్నారు. 9 న అమ్మవారికి మ్లలెపూలు, మరువముతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు10 న కనకాంబరాలు, గులాబీలతో పూజలు, 11 న చామంతి, ఇతర పుష్పములు, 12 న మందార పుష్పములు, ఎర్ర కలువలు,13 న తెల్లజిల్లేడు, మారేడు, తులసి, మరువము, ధవళము,14 న కాగడా మల్లెలు, జూజులు, మరువము, 15 న ఎర్ర తామర పుష్పములు, ఎర్ర గన్నేరు, సన్నజాజులు, 16 న చామంతి, సంపంగి పుష్పములు, 17 న కనకాంబరాలు, గులాబీ,18 న కనకాంబరాలు, వివిధ రకాల పుష్పములతో ప్రత్యేక పుష్పార్చనలు చేపడతామని అన్నారు.

# వేసవిలో మళ్లీ మొదలైన ప్రైవేట్ టీచర్ల ఇబ్బందులు

## అడ్మిషన్లు తేవాలని యాజమాన్యాల ఒత్తిడి

**హైదరాబాద్,ఏప్రిల్3:** రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల యూనియన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అన్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యిందన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు.

ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యా న్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యా యులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com